డిసెంబర్ 14, 2002

సం.డిబిఒడి. డిఐఆర్. బిసి.51/13.03.00/2002-03

అన్ని వాణిజ్య బ్యాంకులు

(ఆర్ఆర్బిలు మరియు ఎల్ఏబిలు మినహా)

మహాశయా,

## కొన్ని సంస్థల పేరుతో సేవింగ్స్ బ్యాంక్ ఖాతాలు తెరవడం

సంబంధిత ప్రభుత్వ శాఖ లేదా సంస్థను సేవింగ్స్ బ్యాంక్ ఖాతా తెరవడానికి అనుమతించడమైందని ధ్రువీకరిస్తూ ఆయా ప్రభుత్వ శాఖల నుంచి స్పాన్సర్ చేసిన అధికార పత్రం బ్యాంకులకు సమర్పించిన మీదట, వివిధ రకాల కేంద్ర ప్రభుత్వపు వివిధ కార్యక్రమాలను/పథకాలను అమలు చేయడం కోసం విడుదలయిన గ్రాంట్లకు /సబ్సిడీలకు సంబంధించి ప్రభుత్వ శాఖల/సంస్థల/ఏజెన్సీల పేర్లతో సేవింగ్స్ బ్యాంకు ఖాతాలను తెరవడానికి బ్యాంకులకు అనుమతినిస్తున్న మా సర్క్యులర్ డిబిఒడి సం. డిఐఆర్. బిసి 35/13.03.00/2000-01 తేది: అక్టోబర్ 17, 2000 లోని పేరాగ్రాఫ్ 2 చూడండి.

2. ఈ విషయాన్ని సమీక్షించిన మీదట ప్రస్తుతం సంబంధిత ప్రభుత్వ విభాగాన్ని/సంస్థను సేవింగ్స్ బ్యాంకు ఖాతా తెరవడానికి అనుమతించడం జరిగిందని ధ్రువీకరిస్తూ ఆయా ప్రభుత్వ శాఖల నుంచి స్పాన్సర్ చేసిన వివిధ కార్యక్రమాలను/పథకాలను అమలు చేయడానికి విడుదలయిన గ్రాంట్లకు/సబ్సిడీలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వ శాఖలు/సంస్థలు/ఏజెన్సీల పేర్లతో సేవింగ్స్ బ్యాంకు ఖాతాలను తెరవడానికి బ్యాంకులను అనుమతించాలని నిర్ణయించడమైంది. బ్యాంకులు తమ రికార్డు కోసం ఆయా రాష్ట్ర ప్రభుత్వ శాఖలు జారీ చేసిన అధికారపత్ర ప్రతిని ఉంచుకోవాలి. తదనుగుణంగా మా మాస్టర్ డైరెక్టివ్ డిబిఒడి సం. డిఐఆర్. బిసి.07/13.03.00/2001-02 తేది: ఆగస్టు 11, 2001 లోని అంశం (7) అనుబంధం V లో సవరణ చేయడమైంది.

3. సవరణ సూచిక డిబిఒడి సం. డిఐఆర్. బిసి. 50/13.03.00/2002-03 తేది: డిసెంబర్

14, 2002 లో జారీ చేయడమైంది.

4. ఇవి ముట్టినట్లు తెలియజేయాలి.

మీ విధేయుడు

(ఎమ్.ఆర్. శ్రీనివాస్)

చీఫ్ జనరల్ మేనేజర్- ఇన్‌ఛార్జ్

---

డిసెంబర్ 14, 2002

సం. డిబిఒడి. డిఐఆర్. బిసి.50/13.03.00/2002-03

**కొన్ని సంస్థల పేరుతో సేవింగ్స్ బ్యాంకు ఖాతాలు తెరవడం**

బ్యాంకింగ్ క్రమబద్ధీకరణ చట్టం 1949 లోని సెక్షన్‌లు 21, 35 ఎ ద్వారాను, దాని ముఖ్య ఆదేశక ఎప్పటికప్పుడు సవరించి డిబిఒడి నం. డిఐఆర్.బిసి.07/13.03.00/2001-02 తేది: ఆగస్టు 11, 2001 ద్వారాను సంక్రమించిన అధికారాలను పురస్కరించుకొని, ప్రజా ప్రయోజనం దృష్ట్యా అవసరమనీ, వాంఛనీయమనీ సంతృప్తి చెందిన రిజర్వు బ్యాంకు పైన చెప్పిన డైరెక్టివ్ (ఆదేశకం) లోని అనుబంధం V లోని అంశం 7 స్థానంలో తక్షణం కింది అంశాన్ని ఉంచాలని ఆదేశించింది.

7. ఆయా కేంద్ర/రాష్ట్ర ప్రభుత్వ శాఖల నుంచి అధికార పత్రం సమర్పించడానికి లోబడి కేంద్ర ప్రభుత్వం/రాష్ట్ర ప్రభుత్వాలు స్పాన్సర్స్ చేసిన వివిధ కార్యక్రమాలను/పథకాలను అమలు చేయడానికి విడుదల చేసిన గ్రాంట్ల/సబ్సిడీలకు సంబంధించి ప్రభుత్వ శాఖలు/సంస్థలు/ఏజెన్సీలు/సేవింగ్స్ బ్యాంకు ఖాతా తెరవవచ్చు. 2001, ఆగస్టు 11 నాటి డైరెక్టివ్ డిబిఒడి సం. డిఐఆర్.బిసి.07/13.03.00/2001-02 లోని ఇతర నిబంధనలన్నీ మార్పు కాకుండా అలాగే ఉంటాయి.

(కె.ఎల్. ఖేత్రపాల్)

ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్